

కె. పి. బాబు

మైసూరు మహారాజుకు ఏనుగులు అనేకం. వాటిని ప్రాణప్రదంగా పెంచుతారు. కాని, వారి ఏనుగొకటి ఒకసారి మగపిల్లను ఈనింది. ఆ గున్నకు పదహారుగోళ్లుమాత్రమే ఉన్నై! పద్దెనిమిదిగోళ్లు గల ఏనుగలు మాత్రమే శుభకరమైనవనీ, పదహారుగోళ్లే గల ఈగున్న అశుభకరమైందని ఆస్థాన శాస్త్రజ్ఞులు చెప్పడంచేత, రాజుగారు ఆ గున్నని - అప్పట్లో తాము వేలంపాడేస్తున్న ఇతర వస్తువులతో కలిపి అమ్మివేయాల్సిందని ఆజ్ఞాపించారు......

ఆంధ్రదేశంలోని వర్తకప్రముఖులలో వెంకట్రామయ్యగారొకరు. ఆయన వ్యాపారార్థమై మైసూరుకు పోయినప్పుడు వెంకట్రామయ్యగారికి పై సంగతి తెల్సింది. తెల్సుకొని వింతపడి సర్దాగా ఆయన ఆ వేలంపాటను చూడబోయారు.



★ గున్నడి ఘనకార్యాలు ★

చూడటానికి ఆ ఏనుగుగున్న మాంఛి బలిష్టంగానూ నల్లగానూ వుంది. కాని, అమాయకంగా తోకా తొండం వూపుతూ జాలిగా చూస్తుంటే వెంకట్రామయ్యగారి కెంతో జాలేసింది! మహారాజుగారికి పనికిరానట్టి వస్తువులనెన్నో అనేకమంది ఆరోజున వేలంపాడి కొనుక్కొని పోయారుకాని, ఈ ఏనుగు గున్ననిమాత్రం ఎవరూ పాడలేదు, ఏదేసూచనలూ కన్పించడంలేదు! "అయ్యో! గజరాజుగా ప్రసిద్ధికెక్కవలసిన ఈగున్న డెంత దౌర్భాగ్యస్థితి పొందుతున్నాడు!" అని చాల బాధపొందాడాయన. ఆ వూహాల్లో వుండగానే ఆయనకు తన గారాల చిట్టిబాబు గుర్తుకొచ్చాడు. తను మహాభవనంలో ఒంటరిగా గంతులేస్తూ ఆటలాడుకొనే కొడుకు గుర్తుకు రాగానే ఆ కన్నతండ్రి మనస్సు తరుక్కుపోయినట్లైంది. తక్షణం, అప్రయత్నంగా ఆగున్నని కొనడానికి వేలంలో పాల్గొన్నారు. అశుభకరమైనద్దాన్ని ఒక్కసారిగా వెయ్యినూటపదార్లకు పాడారు. అనుకోనివిధంగా మరెవ్వరో "పన్నెండువంద"లన్నారు. దానితో వర్తకశ్రేష్టికి రోషమొచ్చింది. "పదిహేనువంద" లన్నారు. అంతే! ఆగున్న వెంకట్రామయ్యగారి సొత్తయ్యింది.

* * *

వెంకట్రామయ్యగారు గున్నడిని కొనితేవడం ఒక్క చిట్టిబాబుకి తప్ప మరెవ్వరికీ ఇష్టం కాలేదు.

వారిది బ్రహ్మాండమైన భవనం. దానిచుట్టూతా అందమైన ఫల పుష్పవనం! అనేకమంది దాసదాసీ జనం! వెంకట్రామయ్యగారు గున్నడిని పోషించడానికేమాత్రం శ్రమపడాల్సిన అవసరం కలుగలేదు. పెరట్లో ఒకమూల చక్కని ఆశ్రయం గున్నడికి కల్పించారు. ఒక ముసలి సాహేబుని మావటిగా జీతానికి నియమించారు. తమకు చిట్టిబాబెంతో, వాడికి గున్నడంత! కనుక - తాము చిట్టినెట్లా సంరక్షిస్తారో, అట్లానే గున్నడిని కాపాడాలని వెంకట్రామయ్యగారు ఆదేశించారు!......

చిట్టిబాబుకి ఒక మిత్రబృందం ఉంది. వారందరకూ గున్నడి రాకతో క్రొత్తవిధు లేర్పడినట్లయింది. క్రొత్తపద్ధతులలో వారు తిరుగనారంభించారు. రోజూ వేళకి స్కూలుకి వెళ్లిరావడం, అంతా ఇక గున్నడితోనే కాలక్షేపం! ఆ పిల్లల ఆదరాభిమానాలతో, ఆటపాటలతో అతిత్వరలోనే గున్నడు తల్లినీ, ఇతర ప్రపంచాన్నీ అంతా మరిచిపోయాడు. వాడికింక ఇదేలోకం - ఇదే సర్వం అన్పించేటంత స్నేహంగా ఉండేవా రాపిల్లలు! ముసలిసాహేబు పేరుకేగాని గున్నడికి మావటి చిట్టిబాబే, నిజానికి!...

చిట్టిబాబు "గున్నా" అని కేక వేస్తే చాలు - ఎక్కడున్నా "ఓ" యన్నట్లు తొండమెత్తి ఘీంకారం చేసేవాడు! "కూర్చోరా" అంటే కూర్చునేవాడు. "లేవరా" అంటే లేచేవాడు. పండుకోమంటే పండుకొనడం, నడవమంటే నడవడం, పరుగెత్తమంటే పరుగెత్తడం - ఇలా ఏది చెప్తే అది - చెప్పడం ఆలస్యంగా కుశాగ్రబుద్ధిలా గమ్మత్తుగా చేసేసేవాడు గున్నడు. వాడి చేష్టలు రానురాను పిన్న పెద్దలందరకూ ముచ్చట కల్గించాయ్. త్వరలోనే వాడు అందరకూ ఇష్టుడై పోయాడు.

ఇట్లా ఉండగా కొంతకాలానికి - ఆవూరికి అమెరికన్ సర్కస్ వచ్చిందొకటి! ఆ సర్కస్‌వాళ్లు ఆవూరిలో మకాం వేసిన నాటిమధ్యాహ్నము చిట్టిబాబు, మరికొందరు మిత్రులతో కలసి అలవాటుప్రకారం గున్నడిని స్నానానికని ఊరిబయట ఏటికి తీసుకువెళ్లాడు. అక్కడ రోజూ స్నానంచేసేస్థలంలోనే సర్కస్ ఏనుగులను కడుగుతున్నారు. అది చూచి గున్నడు పౌరుషంతో ఘీంకరిస్తూ చిందులుత్రొక్క నారంభించాడు. పిల్లలంతా కోలాహలం చేయసాగారు. ఒడ్డున నిలబడి ఏనుగులని స్నానం చేయిస్తున్న సర్కస్ పనివాడు జాన్ తనవెనుక మరో క్రొత్త ఏనుగుగున్న అల్లరి తెలుసుకొని, వెనుతిరిగి చూచాడు. చూచి నిశ్చేష్టుడై పోయాడు. ఎదిగినకొద్దీ గున్నడు నల్లగా భయంకరమైన విగ్రహంగా నూతనులకు అదురుపుట్టేటట్లు కన్పిస్తున్నాడు. మరి ఆ సర్కస్‌వి పేరుకి ఏనుగులేమోగాని చూస్తుంటే పీనుగుల్లాగున్నాయ్!

అంచేత ఆ తెల్లవాడు తనటోపీ తీసి చంకలో పెట్టుకొని నోటిలోని పైపు చేతబట్టుకొని తనముందు నిలచినపిల్లలగుంపునీ కోపంతో గంతులేస్తున్న గున్నడినీ, వాడిస మంగ

లిస్తూ సమాధానపరుస్తున్న చిట్టిబాబునీ తదేకదీక్షతో చూస్తూ నిర్ఘాంతపోయాడు ఆ తెల్లవాడు తేరుకొనేలోగానే గున్నడతని చెంతకు పరుగులెత్తాడు. వాడి పక్కనున్న చిట్టి "ఆగు" అని గట్టిగా అరచాడు. లేకుంటే జాన్ ఏమైవుండేవాడో. కాని - గున్నడు మాత్రం ఉగ్రకోపంతో, క్రోధంతో ముందు కడుగు వెయ్యడానికి వీల్లేక ఘీంకరిస్తూ నిలచిపోయాడు! గున్నడి పరవళ్లు ఆపిల్లలనెంత ఉల్లాసపర్చాయో, అంతకుమించి భయభ్రాంతులు కల్గించాయి జాన్‌కి!...జాన్‌కి తెలుగంతగా రాదు. చిట్టిబాబుకి ఇంగ్లీషు అంతంతమాత్రంగానే వచ్చును. వాళ్లిద్దరూ సంభాషించుకోవలసి వచ్చింది. చిట్టిబాబు గున్నడిని దిగకుండగానే ఎదుట నేలమీద నిలచిన జాన్‌తో మాట్లాడాడు. వాళ్ళిద్దరూ సగం తెలుగూ, సగం ఇంగ్లీషూ కలిపి సైగలు చేసుకొంటూ సంభాషించారు. "మీదీ వూరేనా?" అనడిగాడు జాన్. "అవునండీ" అన్నాడు చిట్టి. "ఈ ఏనుగు?" "మాదే!" "మీ సొంతందా?" "అవునండీ" ... ఈ మాటకి మహాశ్చర్యపడ్డాడు జాన్. ఈలోగానే పిల్లలంతా మరో రేవులో జలకాలాడనారంభించారు. జాన్‌తో సంభాషించడం ఇష్టంలేనట్లుగా అలిగిన గున్నడు ఆ రేవుకి గబగబా నడక ప్రారంభించాడు. చిట్టిబాబు ఆగమన్నా ఆగకుండా గున్నడు జాన్‌ని త్రోసుకొని ముందుకు సాగిపోయాడు. జాన్ తృళ్ళిపడ్డాడు. చిట్టిబాబునీ, అతని మిత్రబృందాన్నీ - ముఖ్యంగా గున్నడినీ వాడి చేష్టల్నీ అలానే పరీక్షిస్తూ నిలబడిపోయాడు...

తమ గుడారాలు చేరుకోగానే జాన్ సర్కస్‌మానేజరైన మైకేల్‌కి గున్నడిగురించి తాను చూచినదంతా పూసగ్రుచ్చినట్లు వర్ణించి వివరించి చెప్పాడు! ఒక వ్యాపారస్థునికి సొంతఏనుగు ఆ వూరిలో ఉండడం, అది ఒక కుర్రాడి చెప్పుచేతల్లో నడవడం, మైకేల్‌కి విచిత్రంగానే తోచింది! ఆనాటిసాయంకాలమే వెంకట్రామయ్యగారింటికి జాన్‌తో కలసి మైకేల్ వెళ్లాడు. వాళ్లు ఆ భవనం చేరే వేళకి తోటలో పిల్లలంతా బంతి ఆట ఆడుతున్నారు. చిట్టిబాబుకి గున్నడే గోల్ కీపర్! తనవంకకి వచ్చే బంతిని గురి తప్పకుండా తన ముంగాలితో "ఠప్పీ"మని కొట్టి పంపేస్తున్నాడు. ఏ సమయంలోకూడా తొండంతో బంతిని ముట్టుకోకుండా, గోలు కానివ్వకుండా ఆట ఆడుతున్న గున్నడిని చూచి సర్కస్ మానేజర్ మైకేల్ చకితుడయ్యాడు. చిట్టిబాబు వాళ్లనిచూచి లోనికి ఆహ్వానించి గౌరవించాడు. గున్నడుమాత్రం వాళ్లని క్రోధంతో చూస్తూ, తొండ మాడిస్తూ భయంకరంగా ఘీంకరించాడు. జాన్‌కి గుండెలదిరాయి. కాని, మైకేల్ మాత్రం నిశ్చలంగా, నిర్భయంగా గున్నడిని పరిశీలనగా చూస్తూకూర్చున్నాడు. ఆతోటలోనే వాళ్లకి కుర్చీలువేసి కూర్చుండబెట్టి, టీ పార్టీ ఇచ్చి ఆతిథ్యం నెరపాడు చిట్టిబాబు. ఒక పెద్ద సర్కస్ యజమాని స్వయంగా వచ్చి తన పెంపుడు జంతువు విద్యలని ప్రదర్శించి చూపమని తన్ను కోరి, గౌరవిస్తాడని కలలోగూడా తలవని కారణంచేత చిట్టిబాబు మైకేల్ కోరిందే తడవుగా అమితోత్సాహంతో గున్నడి విద్యల్ని ప్రదర్శింప బూనుకొన్నాడు. తన కిష్టం లేనట్లుగానే గున్నడు ఒకటి తర్వాత ఒకటిగా అనేకరకాల వింత వింతపనులని అద్భుతంగా ప్రదర్శించాడు. తన్మయుడైన మైకేల్ "తన సర్కస్ మొత్తం మీద అటువంటి తెలివితేటలుగల జంతువే లేదని" పొగిడాడు. కుర్రాళ్ల కందరకూ చక్కిలిగింతలు పెట్టినట్లైంది!...

కాని, మైకేల్ పైకి అలా ఆప్యాయంగా కన్పించినా అతని ఆలోచనంతా గున్నడిమీదనే వుండిపోయింది. నిజంగా ఆజంతువు తన సర్కస్‌లోనే వుంటే——? ఎటువంటి పేరు——ఎంతడబ్బు వస్తుంది! కాని, ఏవిధంగా గున్నడిని తమ సర్కస్‌లో చేర్చుకోవడం? ... ఇదే ఆలోచనలతో మైకేల్‌కి కాలం గడిచిపోసాగింది. ఆ సర్కస్‌ని చూస్తున్న ఆ ఊరిప్రజలంతా ఆ సర్కస్ జంతువులన్నీ ఒకఎత్తు, గున్నడొక ఎత్తుగా భావిస్తూ——ఆజంతువులన్నీ గున్నడి ముందు బలాదూరంటే —— బలాదూరనుకోవడమూ అతనికి తెల్సింది. ఇక ఉండబట్టలేక పోయాడు.

వెంకట్రామయ్యగారి వద్దకు మోటార్ సైకిల్ మీద మైకేల్ వెళ్లాడు. వెళ్ళి ఆ మాటా ఈ మాటా చెప్పి, తుదకు తన మనోగతాభిప్రాయం విప్పిచెప్పాడు. "గున్నడి వంటి జంతువు ఉంటే అరణ్యంలో, లేకుంటే సర్కస్సులలోనే

★ గున్నడి ఘనకార్యాలు ★

తప్ప ఇళ్లల్లో పిల్లలతో ఉండటం ఒకనాటికైనా బహు ప్రమాదకర మని నచ్చజెప్పా, "మీరు దాన్ని అమ్మదలిస్తేమట్టుకు ఏదో ఒకధరకి తానే కొనుక్కొని పోతా"నని తేల్చాడు. అంతా సావధానంగా విని వెంకట్రామయ్యగారు ఉగ్ర స్వరూపం దాల్చారు. "బిడ్డలముఖ మెరుగని గొడ్డుమోతులూ, కసాయిలూ కూడా గున్నడివంటి జంతువును ప్రాణాలడ్డువేసైనా కాపాడుకొంటారు. ఇప్పుడైతే అడిగావుగాని, మరోసారిలా మాట్లాడితే బాగోదుసుమా!" అని గట్టిగా మందలించారు. మైకేల్—అప్పటికైతే తమాయించి పోయాడుకాని, అతనిలోని మంట అభివృద్ధిచెంది పొగలూ, సెగలూ వెళ్ళగక్క నారంభించింది!...

వెంకట్రామయ్యగారు జరిగిన సంగతి ఏమాత్రం ఇంట్లో చెప్పి వున్నా ఈ కథ ఇంత అయివుండేదే కాదేమో—కాని, ఆయన జరిగిన సంగతిని అలక్ష్యంచేసి ఎవరికీ చెప్పకుండానే ఊరుకొన్నాడు. అంచేతనే ఏమీ ఎరుగని చిట్టి ఆనాటిరాత్రే గున్నడినెక్కి సర్కస్ చూడబోయాడు. అతన్ని చూచి మైకేల్ ఎదురొచ్చి సర్కస్ చూడమని ఆహ్వానించాడు. దానితో ఉషారెక్కి చిట్టిబాబు గున్నడిని సర్కస్ ఏనుగుల డేరాలోనే ఒకవంక నిలిపి, తానేమో సర్కస్‌ని చూడ్డానికి వెళ్లాడు ...

అక్కడ సర్కస్ రంజుగా సాగుతోంది. ఇక్కడ తప్పత్రాగినజాన్, మైకేల్ ఇద్దరూ కలిసి గున్నడి ముందు తందనాలు త్రొక్కుతున్నారు. చుట్టుప్రక్కల్లో జన సంచారం లేదు. ఆ త్రాగుబోతుల మత్తు వదిలేట్లుగా గున్నడు వారిని చూస్తూ క్రోధంతో ఘీంకరించాడు. దుష్టబుద్ధి గలవారు తా మాశించినది దొరకనప్పుడు, వాటిని నాశనంచేసైనా సంతృప్తి చెందడానికి ప్రయత్నిస్తారు! అట్లాగే చేయాలని ఆలోచించారు ఆదుర్మార్గులిద్దరూ! అటూ ఇటూ చూచి, తమకు దగ్గర్లో ఎవరూ లేకపోయేవేళకి మైకేల్ తన కోటు జేబులోనుండి బ్రాందీబుడ్డి తీశాడు. కొంత త్రాగి ఆబుడ్డిని బుసలుకొట్టుతూన్న గున్నడి కందించాడు. అలవాటు చొప్పున అరటిపండు నందుకొన్నట్లా బ్రాందీబుడ్డిని తొండం చాపి అందుకొని, మైకేల్ త్రాగినట్లే త్రాగివేశాడు గున్నడు. ఉత్సాహంతో ఒకసారి ఘీంకారం చేసి ఆ ఖాళీబుడ్డి నెటో విసిరివేశాడు. వెంటనే జాన్ తనకోటు జేబులోనుంచొక బ్రాందీ సీసాతీసి అందించాడు. రుచిమరిగినగున్నడు తక్షణం దాన్ని అందుకొని గుటకాయస్వాహా చేసివేశాడు. అంతే కాదు, ఆ సీసాని ఎత్తి బలంగా జాన్ ముఖం బ్రద్దలయ్యేట్లు మోదాడు. ఏదో ఆవిధంగా క్రొత్త రకం మత్తు కలవాటు చేసి, ఆ తర్వాత ఏడ్పించి వశపర్చుకోవాలని ఆశించినవాళ్లు అలాజరుగుతుందని కలలోనైనా తలవలేదు. తగిలినదెబ్బకు తాళలేక జాన్ "బాబో" అని గావుకేకలుపెట్టా పడిపోయాడు. ఆకేకలకీ, బ్రాందీ కలిగిస్తున్న కైపుకీ మతి చలించి గున్నడు కాలిబంధనాన్ని త్రెంచుకొన్నాడు. మైకేల్ కేకలకీ, గున్నడి భీకర ఘీంకారానికి సర్కస్‌చూచే ప్రజలు అలజడి చెంది బయటకొచ్చేశారు. చిట్టిబాబు కంగారుగా బయటకొచ్చి చూచేసరికి— గున్నడు మహారోషంతో మైకేల్ని తన తొండంతో పైకి ఎత్తి పట్టుకొని ఉన్నాడు. ప్రజలంతా వింత చూస్తూ భీతితో వణికిపోతూ నిలచిపోయారేగాని, ఏ ఒక్కరు కూడా జరుగుతున్న ఘోరాన్ని అడ్డుకొనే సాహసం చూపలేదు. కాని, చిట్టిబాబుమాత్రం మెరుపులా ముందుకుపోయి "ఆగు - ఆగు" అంటూ గున్నడిపైకి దుమికి ఎత్తిన తొండాన్ని ఎత్తినట్లే పట్టేసుకొన్నాడు. అంతసాహసం చిట్టిబాబుమాత్రమే తనపట్ల చూపుతాడన్న సంగతి మరువనిగున్నడు మరుక్షణంలోనే తగ్గిపోయాడు. చావు తప్పి కన్ను లొట్టపోయిన జాన్ నక్కలనోట్లో మన్నుకొట్టిన మైకేల్ కలసి "గున్నడికి పిచ్చెక్కినట్లుంది - కనుకనే ఇలా ప్రమాదాలు చేస్తున్నది" అని ప్రచారం మొదలెట్టారు. ఆ విషయం నమ్మాలో లేదో ప్రజలు నిర్ణయించుకొనేలోగానే పోలీసులు వచ్చేశారు! గున్నడికింకా పూర్తిగా స్పృహ రానికారణంచేత ఇంకా భీకరంగానే కన్పిస్తున్నాడు. వాడిని అరెస్టు చేశామంటూ పోలీసులు అతిప్రయాసమీద గున్నడిని బంధించి లాక్కుపోయారు!...

ఆ సర్కస్‌వాళ్లే ఏదో మోసం

చేశారేగాని గున్నడు స్వతహాగా మంచివాడు - వాడికి పిచ్చెక్కలేదు అని ఎంతగానో చిట్టిబాబు మొత్తుకొన్నా వినేనాథు డెవరు? గున్నడు జంతువు! పైగా పిచ్చెక్కిందని అనుమానం!! కనుక జామీనుకూడా ఇవ్వడానికి ఎంత ప్రయత్నించినా అధికారులు సమ్మతించక పోలీసు స్టేషన్ ఆవరణలోనున్న వృద్ధమహావృక్షానికి గున్నడిని బంధించి వేశారు. దానికో సిపాయి తుపాకీతో కావలా!...మత్తు వదిలి బిత్తరచూపులు చూస్తూన్న గున్నడు చూపరుల కెంతో జాలి కల్గించాడు.

ఇక చిట్టిబాబు దుఃఖానికి అంతే లేదు. కాని, వెంకట్రామయ్యగారు మాత్రం ధైర్యంగానే వున్నారు. "ఇదంతా ఆ మైకేల్‌గాడి కుట్ర! గున్నడికేమీ ఫర్వాలేదు. ఎంత డబ్బైనాసరే ఖర్చుచేసి నేనొదిలించి తీసుకువస్తాగా!" అనసాగారు.

ఊరిలోమాత్రం ఒకటే పుకార్లు! ఇటువంటి జంతువుల్ని ఇక వదిలిపెట్టరనీ, పూర్వం ఏలూరు మోతే వారి ఏనుగు ఒకటి ఇలా పిచ్చిపిచ్చిగా వ్యవహరించేసరికి చంపించి వేశారనీ, గున్నడి నేమిచేస్తారోగాని వదలడంమాత్రం జరుగదని - ఇలా రకరకాలు! ఇవన్నీ చూస్తూ చిట్టిబాబుకి మతిపోయింది! చదువు సంధ్యల్లేవు - నిద్రాహారాల్లేవు! ఒకటే ధ్యాస - ఎలా గున్నడిని వదిలించాలి! ఒకటే బెంగ - గున్నడిని చంపేస్తారేమో!...చిట్టిబాబూ, అతని మిత్రబృందమూ - తమప్రాణాలనైనా తెగించి గున్నడిని కాపాడాలని నిశ్చయించుకొన్నారు. వాళ్లు బోలెడు సినిమాలు చూచారు; ఎన్నో పుస్తకాలు చదివారు; ఎంతో సాహసం - బుద్ధిబలం వాళ్లకి వుంది! ఇక ఆలోచనలకూ, తెగింపుకీ లోటేమిటి?...ఇక చిట్టిబాబు టార్జానై పోదామనుకొన్నాడు. గున్నడిని విడిపించుకొని వాడితో కలసి పారిపోయి మహారణ్యాలలో, హాయిగా బ్రతకాలనుకొన్నాడు. మిత్రులూ వెంటనే రాకపోయినా తర్వాతనైనా ఒకడితర్వాత ఒకడు మెల్లగా చిట్టిబాబుని ఆ అరణ్యాలలో కలుసుకొని అక్కడే ఉండిపోవడానికి రాజీ అయ్యారు... ముందుగా గున్నడిని తప్పించాలి!..

...ఆనాటిరాత్రే చిట్టిబాబు కుర్రాళ్లతో కలసి పోలీసుస్టేషన్‌కి దొంగచాటున దారితీశాడు. గున్నడికి ఫారా ఇచ్చేవాడి గురక విన్పిస్తున్నది—ఏమూలనుండో! గున్నడు మాత్రం నిలచి చెవులు రిక్కించి, తనకు బాగా అలవాటైన అడుగుల సవ్వడి వింటున్నాడు. అంతలోనే చిట్టి వచ్చాడు. "పండుకోరా—అల్లరి చేయక పండుకో" అని మెల్లగా చెవిలో చెప్పాడు. మహానందంతో ఒళ్లు విరుచుకొని గట్టిగా ఘీంకరించాలనుకొన్నా, ఆపద తెలిసినవాడిలా మౌనంగానే మోకరిల్లాడు. చటుక్కున గున్నడి నెక్కాడు చిట్టిబాబు. ఈలోగానే మిగతా కుర్రాళ్లు అతి నైపుణ్యంతో గున్నడికి బంధనాలనుండి విముక్తి కల్గించేశారు. "అదిగో ఆవంకకి—నీశక్తికొద్దీ పరుగెత్తు" అని హెచ్చరించాడో లేదో వేగంగా ముందుకి నడిచాడు గున్నడు. పోలీసుస్టేషన్ దాటగానే దౌడు లంకించుకొన్నాడు. ఒకటే దౌడు—ఎటో ఆయిద్దరిలో ఎవరికీ తెలియదు! "ఎక్కడా — ఎందుకూ ఆగవద్దు సుమా! ఆగితే మనల్ని చంపేస్తారోయ్! ఊఁ పరుగెత్తు—నీశక్తికొద్దీ-ఊఁ!" అని మరోసారి హెచ్చరించాడు చిట్టి. అలా ... మైళ్లకు మైళ్లు, గంటలతరబడి ప్రాణాలను అరచేత బట్టుకొని ప్రయాణం చేశారు!...తూరుపు తెలతెలవారే సరికి—ఒక ఊరి పొలిమేర చేరారు. అకస్మాత్తుగా వారి కెదురుగా ఆకాశాన్నంటుతూ అగ్నిజ్వాల లగుపించాయ్! హఠాత్తుగా గున్న డాగిపోయాడు. చిట్టిబాబు గుండెలదిరిపోయాయి. క్షణంలోనే తేరుకొని గున్నడిపై నిలబడి పరకాయించి ఆమంటలను పరీక్షించాడు.

చేరువలోనే అనాథశిశు శరణాలయం ఒకటుంది! దానికే నిప్పంటుకొని అది పరశురామ ప్రీతి అవుతుంటే — అందులోని వారంతా ఏదిక్కూ తోచక హాహాకారాలూ, ఆర్తనాదాలు చేస్తూ అటూఇటూ పరుగులెత్తుతున్నారు! మరుక్షణంలోనే చిట్టిబాబు గున్నడితో కలిసి అక్కడికి చేరుకొన్నాడు...ఊరిలోని ప్రజలుగాని, ఫైరింజన్లుగాని సహాయానికి వచ్చేలోగానే శరణాలయం సర్వనాశనమయ్యే అనుమానం కలిగింది. శరణాలయంలోని అనాథబాలల ఆక్రందనాలకూ, ఆ శరణాలయ నిర్వాహకుల ఆందోళనకూ అంతు లేకపోయింది. అందరూ పిచ్చెక్కినవారిలా గగ్గోలుపడటంమినహా రక్షణ కర్తవ్యమేమిటో ఎవరికీ తోచినట్లగుపించలేదు. ఆ శరణాలయాన్ని

★ గున్నడి ఘనకార్యాలు ★

కారులబాధ చిట్టిబాబు కావేదన కల్గిస్తే, ఆ అనాధ శిశువుల ఆర్త నాదాలు గున్నడికి జాలికల్గించాయ్!

వెంటనే ఇద్దరూ కలిసి దగ్గర్లో నేవున్న చెరువుకి పరుగులెత్తారు. చిట్టిబాబు చేతికందిన బకెట్టుతో

నీళ్లు మోసుకొస్తూంటే - గున్నడు సమయస్ఫూర్తిగా తన తొండంతో నీరు పీల్చుకొచ్చాడు. గబగబా

నే నెప్పుడూ వండనంత అమిత రుచైన ఆహారము
...అదెందువల్లో మొట్టమొదట నాకు తెలియదు!

ఒకనాడు భోజనాల వేళ మామూలులాగానే ఉండింది. మా ఆయన ఎప్పటిలాగ అలక్ష్యమే చూపడానికి. పిల్లలు చేతులు కడుక్కోడానికి దెబ్బలాడుతుండిరి. పాపాయి నిద్రనుండి లేచి ఏడ్చుచుండినది. అందరూ అంతా కూర్చున్నారు. అన్నం వడ్డించాను. అప్పుడు ఏం జరిగిందంటే! ఆయన కొంచెమైనా ముద్దనుండి అన్నిటి లేదు. పోటీలోలాగ మెరుగనుండా తినేశారు. ఆ కుటుంబమేనా? అని ఆశ్చర్యపడ్డాను. ఏమి దర్గా చేశాను?

మా ఆయనకెప్పుడూ అసంతృప్తే ఆహార విషయంలో. పిల్లలూ తండ్రితోపాటు అల్లరే! భోజనానంతరం కూర్చుని ఆలోచించాను. ఆనాడు ఉదయం ఏం కొన్నానో బజార్లో! కాయగూరలా?....మార్పేమి లేదు. మాంసం, చేపలా? — మామూలువే. అప్పుడు జ్ఞాపకం వచ్చింది. అదీ అసలైన మార్పు వంటలో! ఆనాడు, డాల్డా వనస్పతి డబ్బాను కొని వండి చూడాలని నిర్ణయించుకొన్నాను. మా దుకాణదారుడు అది వేపుడుకు, కాల్చుటకు, మిఠాయికి శ్రేష్ఠమైన వంట క్రొవ్వుపదార్థమని సలహా ఇచ్చారు. అతడు గాలిచొరని సీలు డబ్బాను నా చేతి కందిస్తూ, "ఇది ఆహారానికి కలిగించే సహజ రుచులను మీ కుటుంబం మెచ్చుకొంటారు" అని అన్నారు.

అంతే! డాల్డా వనస్పతే తగిన మార్పును కలిగించింది. అది అన్ని వంటలకూ దివ్యమైనది. ఆహారానికి సహజ రుచులు కలిగిస్తుంది. వంటకు శ్రేష్ఠపదార్థాన్ని విడిగా బజార్లో కొనుట వల్ల మీ ఆరోగ్యానికి ప్రమాదముందని జ్ఞాపకముంచుకోండి. ఎక్కువ ఖరీదైన శ్రేష్ఠపదార్థములు కూడ కల్తీ చేయబడవచ్చును. లేదా ఈగలు, దుమ్ము వల్ల చెడిపోతాయి. గాలిచొరని సీలు డబ్బాలోని డాల్డా వనస్పతి ఎల్లప్పుడూ తాజాది; పరిశుద్ధమైనది; ఆరోగ్యకరమైనది. మీరు మళ్లీ బజారుకు వెళ్లినపుడు కొనే సరకుల్లో డాల్డా ముఖ్యమైనదిగా నిర్ణయించుకోనండి. అందువల్ల ఎంత ఖర్చు తగ్గునో! 10 పౌనులు, 5 పౌనులు, 2 పౌనులు, 1 పౌను మరియు ½ పౌను డబ్బాలలో దొరకుతుంది. డాల్డాలో ఇప్పుడు విటమినులు ఎ. డి వున్నాయి.

ఏది మీ కుటుంబానికి పుష్టికర ఆహారము?
ఉచిత సలహాకు ఇవ్వాళే క్రింది అడ్రసుకు వ్రాయండి:
ది డాల్డా అడ్వైజరీ సర్వీస్, పోస్ట్ బాక్సు నంబరు 353, బొంబాయి 1

చెట్టుతో సున్న డబ్బాకై చూడండి

డాల్డా వనస్పతి
వంటకు దివ్యమైనది — ఖర్చు తక్కువ

HVM. 218-X52 TL

శరణాలయాన్ని చేరి చిట్టిబాబు మంటలను ఒక వైపునుండి చల్లారుస్తుంటే, మరోమూల గున్నడు తొండంతో నీళ్లను ఎగజిమ్మి ఫైర్ ఇంజన్‌లాగానే అగ్నిని అణచసాగాడు. అది చూచినవారంతా విస్మయచకితులై పోయారు. ఆ పత్తులో అద్భుతమైన అగ్నిమాపక యంత్రమేదో వచ్చి వారి నాదుకొంటున్నట్లనిపించింది. చిట్టిబాబు సైతం - గున్నడు తా నింతకాలం నేర్వనట్టి నూతనవిద్య నొకదానిని ప్రజల రక్షణార్థమై ప్రదర్శించడం చూచి ముగ్ధుడైపోయాడు! అంతే - అక్కడ చేరిన ప్రతి ఒక్కరూ చేతికందిన పాత్రనల్లా అందిపుచ్చుకొని చెరువులకీ, నూతులకీ పరుగులెత్తారు! వారంతా ఆవిధంగా అమితమైన ధైర్యసాహసాలతో అగ్నితో పోరాటం సాగిస్తుండగా - అప్పుడు ఫైర్ ఇంజన్లు వేగంగా వచ్చాయి...

ఈ సందట్లో శరణాలయం లోపలి భాగాన్న మంటల్లో చిక్కుపడి బయటపడలేక చావుబ్రతుకుల్లో కేకలుపెట్టా ఏడుస్తున్న కొంతమందిపిల్లలగోడు ఎవరూ గుర్తించలేకపోయారు! కాని, గున్నడు వారిగోల పసిగట్టాడు. ఎవరన్నా ఏమన్నా చేస్తారేమో చెస్తారేమోనని కొంతసేపు కనిపెట్టాడు. కాని, ఎవరిగోడవలో వారుండిపోయారు. ఇక ఉండబట్టలేక ఆ పిల్లలున్న చోటుకి నడిచాడు. అటు మంట - ఇటు మంట- ఎటు చూచినా అగ్నిజ్వాలలే! మధ్య చిన్న గదిలో ఆ పిల్లలు చిక్కుపడిపోయి కాకిగోల చేస్తున్నారు - పాపం! అయినా, ఆ మంటల్లోకి సాహసంతో జొరబడిపోయాడు గున్నడు. ఆగదిలోనికి వాడి శరీరం పోలేకపోయింది. గది గుమ్మంలోనే - మంటలు తన శరీరాన్ని దహిస్తున్నా లక్ష్యపెట్టకుండనే - నిలబడి, తొండంతో ఒక్కొక్క శిశువునీ బయటకు అతి సున్నితంగా చేరవేశాడు! ... ఒక భయంకరమైన జంతువు తమని తన తొండంతో ఎత్తుతుంటే - గోరు చుట్టుపై రోకలిపోటు తగిలినట్లు గోలకెత్తారా పిల్లలంతాను!... ఆగోలకి ప్రజలంతా అప్పుడా ప్రదేశాన్ని చేరుకొన్నారు. ఒక ఏనుగు మానవ బాలురను తన తొండంతో నిప్పులోనుండి నింగికెత్తి అతిపదిలంగా నేలకు దించి రక్షించడం చూచి సంభ్రమాశ్చర్యాలతో కేరింతలు కొట్టారు!...

అంతలోనే అక్కడికి రిజర్వుపోలీసులదళం ఒకటి వచ్చింది. చిట్టిబాబునీ, గున్నడినీ అరెస్టు చేయడానికై వచ్చామని పోలీసు అధికారి ఒకడు చెప్పగా అక్కడ చేరిన ప్రజలంతా తెల్లబోయారు! నిముషాల మీద అందరకూ జరిగినకథ తెలిసిపోయింది. కాని, ఏ ఒక్కరుకూడా గున్నడొక పిచ్చిఏనుగనిగాని దుష్టుడనిగాని నమ్మలేకపోయారు! తమ కళ్లముందు ఆ గున్నడియొక్క సేవ, సాహసాలు తెలివితేటలు చూచివున్నారు కనుక, 'వీల్లేదు, గున్నడినిగాని, చిట్టిబాబునిగాని అరెస్టు చెయ్యనివ్వం!' అని ప్రజలంతా సత్యాగ్రహం చేశారు. చివరికి ఫైర్ ఆఫీసర్ కూడా గున్నడి సేవ, బుద్ధిఘనమైనవని ఎంతో మెచ్చుకొన్నాడు! అనాథశిశు శరణాలయాధికారులే కాకుండ, ఆ అనాథశిశువులు సైతం గున్నడిని ఎంతో మంచిగా, గొప్పగా కొనియాడేరు! పోలీసువారికేమీ పాలుపోలేదు......ఎదుటనే కాలిన శరీరంతో, ఒకగర్వంతో తేలగాచూస్తూ నిలచిన గున్నడు; ఏడుస్తున్న చిట్టిబాబు ప్రేక్షకుల మనసులు కరిగించేశారు!

ఏమైనా చట్టప్రకారం గున్నడినీ, చిట్టిబాబునీ అరెస్టుచేసి ఆ పోలీసువారు తీసుకుపోయారు! కాని, "గున్నడికి స్వేచ్ఛ కల్గించి, ఆ సర్కస్ వెధవలకి తగినశాస్తి చేయించి తీరుతా"మని ఆ ప్రజలూ బయల్దేరారు! గున్నడిమీద కేసు

(48-వ పేజీ చూడండి)

తల్లి: అబ్బాయి! యేపనినీ రేపు చేద్దామనక నేడే చేయాలి. యీ విధంగా ప్రవర్తిస్తూండు.

అబ్బాయి: అలాగే నమ్మా! పెట్టిలో రేపటికని దాచిన లడ్డులు బయటికి తీసియిస్తే. నేడే తినివేస్తాను!

* * *

తండ్రి: అరేఅబ్బాయి; మీ తరగతిలో అందరికంటే సోమరి ఎవరురా?

కొడుకు: సోమరి అంటే ఎవరు?

తండ్రి: అందరు వ్రాసుకొంటూ, లేక చదువుకొంటూ ఉంటే ఏమీ పని చేయక కూర్చొనేవాడు.

కొడుకు: ఆయన మా మాష్టారు. మా తరగతిలో అందరికంటే సోమరిపోతు మా మాష్టారే!

—[illegible]

గున్నడి ఘనకార్యాలు

(43-వ పేజీ తరువాయి)

నడిచింది. కాని, సర్కస్ మావటి వాడొకడు గున్నడి కనుకూలంగా సాక్ష్యమిచ్చేశాడు. వాడు - ప్రథమంగా జాన్ గున్నడిని చూడ్డం లగాయతూ మైకేలూ జానూ కలసి గున్నడిని సంపాదించుకోవాలని ప్రయత్నించడం, మైకేలు వెంకట్రామయ్యగారిని గున్నడినమ్మమని కోరి చీవాట్లు తినడం, ఆ ఉక్రోషం మీద జాన్, మైకేల్ ఇద్దరూ కలిసి ఆనాటిరాత్రి గున్నడికి బ్రాందీ త్రాగించడం - అంతా ఎరుగున్నవాడు! దానితో గున్నడి "పిచ్చి" రహస్యం బట్టబయలై పోయింది!... చివరికి తీర్పు చెప్పబడింది - " ఒక గొప్ప ప్రమాదాన్ని అరికట్టడంలో అమోఘమైన సహాయంచేసి, అనేకమంది అనాథశిశువులకు ప్రాణభిక్ష పెట్టి చరిత్రలో చెప్పుకొనతగిన అపూర్వ కృషి గావించినందుకుగాను, ఏదో మోసానికి గురై గున్నడు చేసిన చిన్న అల్లరిగురించి పెట్టబడిన కేసు కొట్టివేయడమే కాకుండా, ప్రభుత్వంవారు ప్రత్యేక బంగారు పతకాలు కూడా బహూకరించారు!... ఒక సాధుజంతువును, అన్యాయం చేయజూచినందుకు జాన్‌కీ, మైకేల్‌కీ జరిమానాలు విధించబడ్డాయి!......

ఊరినుండి సర్కస్‌వాళ్లు తమ డేరాలు ముడుచుకొని తరలిపోతుంటే — గున్నడూ, వాడిపైనుండి చిట్టిబాబూ, వారి చుట్టూ మిత్రబృందం సగర్వంగా, సంతోషంగా కేరింతలు కొడ్తూ నిలిచారు!......

పోలీసుస్టేషనుదగ్గరికి రొప్పుతూ పరుగెత్తుకువచ్చిన ఒక ఆయన తనను తొందరగా లాకప్ చేయమని కోరాడు. ఇన్‌స్పెక్టరు ఎందుకని అడిగాడు.

"నేను మా ఆవిణ్ణి ఈపచ్చడి బండతో కొట్టాను"

"అరె! ఆమె చచ్చిపోయిందేమొ" అన్నాడు ఇన్‌స్పెక్టర్ ఆదుర్దాగా:

"లేదండీ! అదే వచ్చిన చిక్కు. అందుకనే నన్ను చప్పున లోపలపెట్టి తాళం వేయమంటున్నాను" అన్నాడు ఆయన అతిజాలిగా ముఖంపెట్టి.

అన్నా - చిన్నా

పొమ్మన్నాడు. నా స్థానంలో గడ్డాలూ మీసాలూ కలిగిన ఒక కవిని వేశారు.

ఈ మార్పుకి నేను మానసికంగా చాలా కలవరపడ్డాను. అందుకు మొదటి కారణం - ఇంటర్ మీడియెట్ విద్యార్థులు. వాళ్లు, వాళ్ల అల్లరీ నాకిదివరకు మైదానంమీద అనుభవమే. అంత అల్లరిమూకతో అహర్నిశలూ గడపవలసివస్తున్నందుకు చాలా కంగారుపడ్డాను.

రెండో కారణం - ఈ పసివాళ్లను వదిలిపెట్టిపోవాలి. వీళ్లని యింతకాలమూ నా బిడ్డల్ని చూసుకొన్నట్లు చూసుకొన్నాను. నేను వెళ్లాక, ఆ గడ్డాల కవీశ్వరుడు వీళ్లని ఎంతగా భయపెట్టేస్తాడోననీ, 'బంబన్' గతి ఏమౌతుందోననీ దిగులుపడ్డాను.

నేను పై క్లాసులో చార్జి తీసుకోబోతున్న రోజున, జూనియర్ క్లాసుపిల్లలు చాలా కలవరపడ్డారు. మరీ, క్లాసు ఆఖరున గంట మోగేసరికి అందరి ముఖాలూ ఒక్కసారిగా వివర్ణమైనాయి. వాళ్లలో ప్రతిఒక్కరూ నా దగ్గరకు వచ్చి శెలవు తీసుకోవాలని తొందరపడ్డారు. కొందరైతే ప్రేమాభిమానాలు వుట్టిపడే వాక్యాలుకూడా పలికారు.

మరి 'బంబన్' సంగతి?

వాడేమీ మాట్లాడలేదు. కాని నేను క్లాసు రూము వదిలి వెళ్లిపోతున్న సమయంలో నా దగ్గరకు వచ్చి నిలబడ్డాడు. మనిషి సిగ్గుతో కుంచించుకుపోతున్నాడు. ఒక్కమాటయినా మాట్లాడకుండా నా చేతిలో ఒక కాపీపుస్తకం పెట్టాడు. పేజీలు తిప్పి చూశాను. ప్రతిపేజీలోనూ ఒక కత్రపుల్లబొమ్మవుంది. ఇవన్నీ వాడు ప్రత్యేకం నాకోసమే ఎంతో కష్టపడి గీశాడు - పాపం!

(ఇంకా వుంది)